# టెన్త్‌లో మెరిశారు

## పరీక్షల్లో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు


పుష్ప, 9.5 జీపీఏ


ఉషారాణి, 9.5 జీపీఏ


పావని 9.0 జీపీఏ


రచన 8.7 జీపీఏ

**భాగ్యనగర్‌కాలనీ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో బాలానగర్ బాయ్స్–1 గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ పాఠశాల నుంచి పరీక్షలు రాసి 53మంది ఉత్తీర్ణులు అయ్యారు. దీంతో 100శాతం ఉత్తీర్ణత సాధించిన గురుకులాల జాబితాలో చేరింది. ఇందులో 5 మంది 9.5 జీపీఏ, ముగ్గురు విద్యార్థులు 9.3 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ డా. పి. కల్పన, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

### శంషీగూడ సర్కారు బడిలో 83 శాతం..

శంషీగూడలోని ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 181 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఫలితాల్లో ఈ పాఠశాల 83 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసుకుంది. జి. దినేష్ 9.8, కె. శ్రీకాంత్ 9.8, యోచన 9.5, సాయి ఆనంద్ 9.5, కె. కృష్ణ 9.5, శివ శంకర్ 9.3, పావని 9.2, సిద్దేశ్వరి 9.2, సందీప్ 9.0, హర్షిత 9.0, ఆహిస్త సన 9.0, సీమ 9.0 జీపీఏ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

### కూకట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 77శాతం

**కూకట్‌పల్లి:** కూకట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఇంగ్లిష్ మీడియంలో 135 మంది హాజరు కాగా 107 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 79శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. తెలుగు మీడియంలో 23 మంది హాజరు కాగా 14 మంది పాసయ్యారు. మొత్తం 61 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం రెండు మీడియంలలో కలిపి 77 శాతం ఉత్తీర్ణులయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. సాయిచరణ్ 9.7, లలిత భవాని 9.7, జి. శ్రావ్య 9.3, జి. నిరంజన్, ధనుంజయ్, ధన్వి 9.2, విధాత్రి, మేఘనాథ్‌లు 9.0 జీపీఏ సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

### మూసాపేట ప్రభుత్వ బాలికల పాఠశాలలో 83శాతం

**మూసాపేట:** మూసాపేట ప్రభుత్వ బాలికల పాఠశాలలో 10వ తరగతిలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 141 మంది పరీక్షలు రాయగా 117 మంది ఉత్తీర్ణులయ్యారు. 83 శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. పుష్ప 9.5, సుల్తానా 9.3, జ్యోతి కుమారి 9.2, ప్రీతి 9.2, సంతోషి 9.2, భాగ్యం 8.8. హిమబిందు 8.7 జీపీఏ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య తెలిపారు.

### యల్లమ్మబండ జెడ్పీహెచ్‌ఎస్‌లో 88.2 శాతం ...

**ఆల్విన్‌కాలనీ:** యల్లమ్మబండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు హెచ్‌ఎం రాధ తెలిపారు. మొత్తం 34 మంది పరీక్షకు హాజరవ్వగా 30 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 88.2 ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారని పేర్కొన్నారు. టి. దివ్య 9.5, సుమయా బేగం 9.0, సభావత్ స్రవంతి 9, నాగరాజు 9, అయేషా ఫైజా ఖాన్ 8.8 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

### బబ్బుగూడ జెడ్పీహెచ్‌ఎస్‌లో 80 శాతం...

**మోతీనగర్:** మూసాపేట డివిజన్ బబ్బుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 35 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే 28 మంది ఉత్తీర్ణులయ్యారని హెచ్‌ఎం శాంత తెలిపారు. 80 శాతం ఫలితాలు రావటం తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు. అందులో కార్తిక 10 జీపీఏ, ఆనంద్ 9.7 జీపీఏ సాధించినట్లు తెలిపారు.


తల్లిదండ్రులతో యల్లమ్మబండ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని టి.దివ(9.5 జీపీఏ)


సాయిచరణ్ 9.7, కూకట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్


లలిత భవాని 9.7, కూకట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్

### రిక్షాపుల్లర్స్‌కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

తెలుగు మీడియంలో 70.45శాతం రిక్షాపుల్లర్స్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 తరగతి ఫలితాల్లో తెలుగు మీడియం విద్యార్థులు 44 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 31 మంది ఉత్తీర్ణులయ్యారు. తమ పాఠశాల 70.45 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

### ఇంగ్లిష్ మీడియంలో 73.68 శాతం..

ఇంగ్లిష్ మీడియంలో 76 మంది పరీక్షలకు హాజరు కాగా 56 మంది అంటే 73.68 శాతం ఉత్తీర్ణులు అయినట్లు తెలిపారు. తెలుగు, ఇంగ్లీషు మీడియంలు రెండు కలిపి మొత్తంగా 72.5 శాతం నమోదైనట్లు తెలిపారు. ఉషారాణి 9.5, గాయత్రి 9.2, రవళి 9.0, పూజ 9.0, నిహారిక 9.0 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

### హస్మత్‌పేట జెడ్పీహెచ్‌ఎస్‌లో 66 శాతం..

**ఓల్డ్ బోయిన్‌పల్లి:** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టెన్త్ పరీక్షల్లో తమ సత్తా చాటి ఔరా అనిపించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు టెన్త్‌లో మంచి మార్కులు సాధించారు. ప్రభుత్వం పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో 64 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 42 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించారు. బి.పావని 9.0, రచన 8.7, వి.మహాలక్ష్మి 8.5 జీపీఏ సాధించారు. తమ పాఠశాల 66 శాతం ఉత్తీర్ణతను సాధించిందని హెచ్‌ఎం మల్లయ్య తెలిపారు.

### బాలానగర్, కూకట్‌పల్లి మండలాల్లో..

**బాలానగర్:** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బాలానగర్, కూకట్‌పల్లి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ప్రతిభను కనబర్చారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడి విద్యార్థులు నిలిచారు. బాలానగర్ మండల పరిధిలోని హస్మత్‌పేట, బబ్బుగూడ, సనత్ నగర్ ఓల్డ్, బీకే గూడ, సనత్‌నగర్ (ఆర్‌టీ), బాలానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో 9.7 జీపీఏ సాధించారు. బాలానగర్‌లోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 64 మంది విద్యార్థుల్లో 47మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాల 77శాతం ఉత్తీర్ణతను సాధించింది. ఏ.నిఖిలేష్ 9.5, పి.ప్రవళిక 9.0 జీపీఏ సాధించారు. ఉత్తీర్ణతలో బబ్బుగూడ పాఠశాల మొదటి స్థానంలో నిలవగా రెండో స్థానంలో బాలానగర్ పాఠశాల నిలిచింది.

**కూకట్‌పల్లి మండలంలో 77.89శాతం**

◆ కూకట్‌పల్లి మండల పరిధిలోని 7 ప్రభుత్వ పాఠశాలల్లో 758 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో 591 మంది ఉత్తీర్ణులయ్యారు. 227 మంది విద్యార్థులు కాగా 364 మంది విద్యార్థినులు ఉన్నారు.

**బాలానగర్ మండలంలో 67.59 శాతం**

బాలానగర్ మండల పరిధిలోని ఏడు ప్రభుత్వ పాఠశాలల్లో 277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో 188 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో విద్యార్థినులు 112 మంది కాగా విద్యార్థులు 76 మంది ఉన్నారు.

### ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే



నిరంతరం చదువుపై శ్రద్ధ ఉండే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారు. వారి సూచనలు, సలహాలు పాటిస్తూ పరీక్షలకు సిద్ధమయ్యాం. 9.7 జీపీఏ సాధించడంలో హెచ్‌ఎం శాంత మేడం, ఉపాధ్యాయులు ప్రోత్సాహం ఎంతో ఉంది. వారికి ఎప్పటికీ వారికి రుణపడి ఉంటాను. – ఆనంద్, 9.7 జీపీఏ, బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాల

### మంచి ఇంజనీర్‌ను అవుతా



పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అత్యుత్తమ 9.5 జీపీఏ సాధించాను. మా నాన్న ఓ కంపెనీలో ప్రైవేట్ జాబ్ చేస్తారు. పాలిటెక్నిక్ చదివి మంచి ఇంజనీర్‌ను అవుతా. మా తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాన్నదే నా కోరిక. – దివ్య, 9.5, యల్లమ్మబండ

### కష్టానికి తగిన ఫలితం



మొదటి నుంచి మంచి మార్కులు వస్తాయని భావించాను. ప్రతిరోజు ఉదయం 4గంటలకు లేచి చదివేవాడిని. ఇన్ని మార్కులు వస్తాయని, క్లాస్‌లో నేనే మొదటి స్థానంలో నిలుస్తానని అనుకోలేదు. కష్టానికి తగిన ఫలితం లభించింది. – ఏ.నిఖిలేష్, 9.5 జీపీఏ, బాలానగర్ జెడ్పీహెచ్‌ఎస్

### ఉపాధ్యాయుల కృషి వల్లే



మా క్లాసులో మొదటి స్థానంలో నిలవాలి అని అనుకుని చదివాను. కానీ రెండో స్థానంలో నిలిచాను. మా ఉపాధ్యాయుల కృషి వల్లే ఇది సాధ్యమయ్యింది. పరీక్షలకు ముందు మాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చారు. – పి. ప్రవళిక, 9.0 జీపీఏ, బాలానగర్ జెడ్పీహెచ్‌ఎస్

# గడప గడపకూ బీజేపీ

**ఆల్విన్‌కాలనీ:** కూకట్‌పల్లి డివిజన్ ప్రగతినగర్‌లో బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో గడప గడపకు బీజేపీ పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాదయాత్రలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. ఎన్నికల్లో నియోజకవర్గంలో చిత్తశుద్ధితో పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. అనంతరం బాలుయాదవ్, నరేష్, విజయ్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, పర్వతాలు యాదవ్, నరేందర్‌రెడ్డి, శ్రీహరి యాదవ్, వెంకటేష్, నరసయ్య, శ్రీధర్ పటేల్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా

**కూకట్‌పల్లి:** సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో బుధవారం జాబ్ మేళాను నిర్వహించారు. వివిధ రకాల బహుళ జాతి కంపెనీలు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పించారు. ఉద్యోగావకాశాలు పొందిన వారికి కళాశాల చైర్మన్ జి. భాస్కరరావు, డైరెక్టర్లు ఇ. మధుసూధన్‌రావు, ఎస్. అరవింద్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.పద్మ ప్రియ, ఎస్. చంద్రశేఖర్‌నాథ్ అభినందనలు తెలిపారు.

# గీతాంజలి మోడల్ హైస్కూల్ విజయ దుందుభి

**కేపీహెచ్‌బీకాలనీ:** తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన 10వ తరగతి పరీక్షల్లో కేపీహెచ్‌బీ కాలనీలోని గీతాంజలి మోడల్ హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. మొత్తం 47 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు కరస్పాండెంట్ రవిబాబు తెలిపారు. కె. చందన, వై. విష్ణులకు 10/10 జీపీఏ సాధించి స్కూల్ టాపర్లుగా నిలిచారు. నలుగురు విద్యార్థులకు 9.8 జీపీఏ సాధించినట్లు తెలిపారు.



10వ తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన కె. చందన, వై. విష్ణు

# సత్తాచాటిన 'రవీంద్ర భారతి' పాఠశాల విద్యార్థులు


కేపీహెచ్‌బీ రవీంద్రభారతిలో పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

**కూకట్‌పల్లి:** కేపీహెచ్‌బీ రవీంద్ర భారతి పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ.. పదికి పది సాధించిన వారిలో 10శాతం ఉండగా 9కి పైగా జీపీఏ సాధించిన వారు 49 శాతం ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, యాజమాన్యం కలిసి కట్టుగా కృషి చేయటం వల్లనే ఈ విజయం సాధించామనిపేర్కొన్నారు. విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయ సోపానాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు.

**హైదర్‌నగర్‌లోని...**

హైదర్‌నగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ.. ఈ సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత సాధించి పదికి పది పాయింట్లు సాధించామన్నారు.


హైదర్‌నగర్‌లో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న సమతానగర్ కాలనీవాసులు

**ఓల్డ్ బోయిన్‌పల్లి:** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ సమతానగర్ కాలనీలో అంతర్గత రహదారులు పూర్తి అధ్వానంగా మారాయని.. మురుగు పారుతూ దుర్వాసన వెదజల్లుతోందని కాలనీ అసోసియెషన్ ప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వినతి పత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే నూతన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, కాలనీ ప్రతినిధులు నాగేశ్వర్‌రావు, రామచందర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

**కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**

**కూకట్‌పల్లి:** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని 173 మందికి బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శిరీష బాబూరావు, సబిహా బేగం, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# జీఓ.58, 59 లబ్ధిదారులకు పట్టాల అందజేత

**ఆల్విన్‌కాలనీ:** పాపిరెడ్డినగర్‌లో జీఓ.58, 59 కింద దరఖాస్తు చేసుకుని చెల్లించిన రుసుంను పరిగణలోకి తీసుకొని యాజమాన్య హక్కులను కల్పిస్తూ పట్టాలను అందజేశారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీని సైతం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ఊట్ల చంద్రారెడ్డి, నాయకులు ప్రసాద్, శ్రీకాంత్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూ యజమానులకు హక్కు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ